
# రసజ్ఞులు

## పాలకోడేటి సత్యనారాయణరావు

ఆదివారం మాకు ఆటవిడుపు. ఆ రోజు ఉదయం నుంచీ మధ్యాహ్నం కడుపులో ఎలకలు పరిగెట్టేంత వరకు మేం నలుగురం చేరి సాహిత్య చర్చ జరుపుకొంటాం. జీవితంలో-ఉద్యోగంలో చేరేంత వరకు జీవితం ఓలాగ ఉంటుంది. ఉద్యోగంలో చేరాక జీవితం మలుపు తిరుగుతుంది. ఆనాటివరకు ఉండని క్రమశిక్షణ, ఓ పద్ధతీ ఆనాటి నుంచి అలవడుతుంది. క్రమబద్ధంగా జీవితం గాడినపడి నడుస్తుంటుంది, అనిపిస్తుంది మొదట్లో. కాని కొన్నాళ్లయాక ఆ గానుగెద్దు జీవితం ఉన్నట్లుండి విసుగెత్తనారంభిస్తుంది. కొంత కొత్తగాలి పీల్చుకుంటూ మళ్లీ బతకాలనే ఆశ చిగురిస్తూ ఉంటుంది.-ఆ కొత్తగాలి మాకు ఆదివారం నాడు లభిస్తుంది.

అందుకే అంటున్నాను-ఆదివారం మాకు ఆట విడుపు అని!



సుబ్బారావుగారు కథ చదివారు. కొత్తగా రాసిన కథ. చిన్న కథ. అప్పులిచ్చే ఆఫీసు బంట్రోతు ఆదినారాయణ కథ అది. ఆదినారాయణ ఎవరో మాకు తెలుస్తూనే ఉంది. అందులో ప్రతి సంఘటనా-జీవితంలో మాకు తారసపడ్డవే కావటంతో మేమా కథలో లీనం అయ్యాం.

ఆ తర్వాత నారాయణగారి కథ. కొసమెరుపు కథ. ఎన్నోమైళ్ళ దూరంనుంచి వేగంగా జలపాత ఉధృతంతో వచ్చిన విద్యుత్తు-అక్కడ-ఆ స్తంభం దగ్గర షార్ట్ సర్క్యూట్ పొందితే..., ఆ షార్ట్ సర్క్యూట్ పేరు కొసమెరుపు అవుతుంది. మెరుపుతో మెదడంతా షాక్ తినేస్తుంది. బాగుంది కథ అనిపిస్తుంది!

అందరి తలలూ ఆనందంతో, బాగా రాశారనే మెచ్చుకోలుతో అంగీకారంతో ఊగాయి.

నారాయణ్ణగారు వెంటనే టీకి ఆర్డరు ఇచ్చేశారు.

-ఇంట్లోపల కప్పుల చప్పుళ్లు వినిపిస్తున్నాయి. ఇపుడో, ఇంకోక్షణంలోనో టీలు వచ్చేస్తాయి.

ఈలోగా రాజుగారి కవిత. చిన్న పదాలలో గొప్ప అర్థాలతో సాగే కవిత్వం అది. అల్ప పదాల అనల్పఅర్థాల కవిరాజు ఆయన! గడ్డాలు పెరగకపోతే రేజర్లు, భూమి అంతా చదునుగా ఉంటే బుల్‌డోజర్లు..." ఎందుకు అంటారు ఆయన. అన్నీ తెలిసిన పదాలే. గడ్డం తెలుసు, రేజర్ తెలుసు-ఎవరో యువనాయకుని ధర్మమా అంటూ బుల్‌డోజర్లూ తెలిశాయి. కానీ ఆ పదాల వెనుక, ఆ పదాల కూర్పులో అంత అర్థాన్ని ఆమడ్చటం...

"అద్భుతం !" అనేశాం అందరమూ, ఏకగ్రీవంగా.

-అంతరసవత్తరంగాసాగే తరుణంలో...నేను అంతక్రితం రాసిన ప్రేమకథ చదివితే, అంతకన్నా అన్యాయం ఇంకోటి-మా మిత్రులకూ చేయలేను, సాహిత్యానికీ చేయలేను. అందుకే నేనేం రాయలేదనేశాను.

సుబ్బారావుగారు నా కథల వాసన పట్టేశారు. "చదవండి!" అన్నారు పర్వాలేదన్నట్లుగా.

రాజుగారు చిన్నగా నవ్వుతూ అన్నారు : "మన గురుడు ప్రేమ కథ రాసినట్లు ఉన్నాడు!"

"లేదు, రాయలేదు!"అన్నాను.

టీలు వచ్చాయి. అందరంతాగుతున్నాం!

అప్పుడుఅన్నాడుగురుమూర్తి: "ఈ వేళ నేనూ ఒక కథ చదువుతాను !"

అందరం అద్భుత ప్రపంచంలోంచి ఆశ్చర్యంలోకి దూకాం.

"షి రాశారా కథ?" అనడిగాను నేను ముందుగా తేరుకుంటూ.

-గురుమూర్తిగారు కథా రచయిత కాదు, కనీసం ఇన్నాళ్ల వరకూ. ఆయన కథలు చదువుతారనే సంగతీ మాకు తెలీదు-ఇటీవలవరకూ. ఈ సాహిత్య సమావేశాలకు ఆయన రావటం ఆరంభించి ఆర్నెల్లయిందో, లేదో.

అయినా....

రాజుగారు నవ్వుతూ అన్నారు : "అంటువ్యాధి కాబోలు!!"...

"కవిత్వం అంటువ్యా కాగలదుకానీ, కథలు కష్టమండీ బాబూ !" అన్నారు నారాయణగారు.

రాజుగారు తప్ప మి నవాళ్లం రచయితలం కాబట్టి, నారాయణగారి మాటకు ఓటేశాం.

"కవిత్వం అంటే ఏ ముందండీ-నాలుగు వాక్యాల ముక్కలు చించి ఒక వాక్యాన్ని నాలుగు పద ుగా చేసి, ఒకదానికింద ఒకటి రాసుకొంటూ పోతేసరి-చదివేవాడికి అర్థమ ుతే అది వాడి అదృష్టం-కాకుంటే కవిగారి ప్రయోగం!" అన్నాను నేన

"కవిత్వం కాదండీ, థే...కథే రాశాను" అన్నారు గురుమూర్తిగారు.

"చదవండి!... ఇదం , ఇలాగుండాలి! సాహిత్య సమావేశాలకు ఇలాంటి ప్రయోజనమే మన ఆశించాలి!" అన్నారు సుబ్బారావుగారు.

గురుమూర్తిగారు లా ్జేబులోంచి కథల కాగితాలు తీశారు. ఆయన మూడ్‌ను డిస్టర్బ్ చేయడం నికని అందరమూ ఊపిరి బిగబట్టి వినటం ప్రారంభించాం-ఆయన మొద ు పెట్టారు.

o o o o o o

-ఆరోజు ఆదివారం. అందరికీ ఆటవిడుపు ఉంటుంది. కానీ సూర్యానికి ఆరోజు చాల పిజీ రోజు

వెంకటరావు ఉదయం తొమ్మిదింటికే వస్తానన్నాడు. కానీ రాలేదు. సూర్యానికి ఒకటే ఆతృత ఉంది.

చదువుకొనే రోజుల్లో సంపాదించగలగడం అందరికీ చేతనయ్యే విద్య కాదు. ఇపుడంటే "ఎర్న్ వైల్ యూ లెర్న్" అనే పథకాలు ఉన్నాయికానీ అపుడు అస్సలు లేవు. అంటే పియూసి అంతా ఖర్చులోనే గడిచిపోయింది సూర్యానికి.

అంతక్రితం రోజునే వెంకటరావు హితబోధ చేశాడు: డబ్బు ఎలా సంపాదించాలో, సంపాదించడానికి వయసుతో ఎలా నిమిత్తంలేదో, కుల మత లింగభేదాలు లేకుండా డబ్బు సంపాదించడానికి ఎన్నిమార్గాలు ఉన్నాయో అన్నీ కలగాపులగంగా చెప్పాడు.

ఎన్ని చెప్తేనేం, సూర్యానికి అర్థం ఆయింది ఒకటే-ఇపుడు ునా డబ్బు సంపాదించవచ్చునని !

"నువ్వు ఊ అంటే చాలురా ! రోజూ ఓ అయిదు రూపాయలు వచ్చే ఏర్పాటు చేసే పూచీ నాది !"

ఊ అనేశాడు సూర్యం.

చిన్నతనం కాబట్టి అంతరాత్మలు, ప్రబోధాలు, నీతి నియమాలు-ఇలాటివేవీ అడ్డం రాలేదు. పెద్దయ్యాక ఎలాగూ అవి అడ్డం రాకా ప్పుదు, వాటిని తప్పించుకొనిపోకా తప్పదు.

డబ్బు సంపాదించే చిట్కాల్లో ఒకటి చెప్పాడు వెంకటరావు. సూర్యం ఆ పద్ధతిని ఊపిరి బిగబట్టుకొని విన్నాడు.

సులభంగానే ఉంది. కానీ...


"పట్టుకొంటే....?" అన్నాడు సూర్యం.

"ఎవరు పట్టుకొనేది?" అనడిగాడు వెంకటరావు.

"యాదగిరి పట్టుకోవచ్చు, నరసింహమూర్తీ, విశ్వనాథం..."

"ఏడిశారు! యాదగిరికి నెలకో రూపాయి ఇస్తే సరి, వెధ , వాడే ఊరుకొంటాడు. ఇక విశ్వనాథంగారంటావ్. ఆయన ఆ క ోడు సర్దుకుంటూ/ ఆ గదిలోనే ఉంటారు. ఆయనకు బయటకొచ్చే ుసూ ఉండదు, ఓపికా లేదు. ఇక మిగిలింది నరసింహమూర్తి. వాడు కొంచెం కష్టమే, కానీ, అదీ పర్వాలేదు. వాడు అటుకేసి, ఆదేరా—మీ ప ల, పద్మావతి, అరుణలకేసి వెళ్ళాడంటే మరో అరగంట వరకూ డు. ఆ





సమయం గుర్తుపెట్టుకుంటే చాలు.. పనంతా అయిపోయినట్లే!" అన్నాడు వెంకటరావు ధైర్యం చెబుతూ.

వెంకటరావు అన్నాక, సూ ్యనికీ ధైర్యం వచ్చింది-నిజమే, తేలికే ఈ పద్ధతి. యింత కాలంనుంచి చ వుతున్నా తట్టింది కాదు తనకు అనుకొన్నాడు.

కొన్ని రకాల సంగతులు ొందరికే తడతాయి. ఒకే స్కూల్లో చదివినా, పక్కపక్కనే కూర్చుని చ వినా ఒకరు కలెక్టర్ అయి తే, మరొకడు బిల్ కలెక్టర్ కూడా కాకపోవచ్చున టే యిదే దీనికి కారణం!

వెంకటరావు చెప్పిన పద్ధతికి సూర్యం నిన్ననే శ్రీకా ం చుట్టాడు. ఈవేళ దాంట్లో రెండో భాగం పని ఉండిపోయింది. నగదుగా మార్చుకోవటమే పని!

వెంకటరావు వచ్చేలోగా సు ర్యం రెండుసార్లు యింట్లో ి వెళ్ళి సన్న డిసెక్షన్ బాక్స్‌లో ఉంచి తెచ్చిన ిన్సిలిన్ సీసాను చూచుకొ వచ్చాడు.

సీసాలో మెరుస్తూ ఉన్న ఆ ద్రవం సూర్యాన్ని ఆప్యాయంగా పలకరించింది. రెండు సార్లునూ!!

"..........."

కథ చదువుతున్న గురుమూర్తిని ఆపారు రాజుగారు: "మీరు చెప్పే కథ తెలిసిపోయిందండీ?" అంటూ.

గురుమూర్తి నవ్వేశారు.

నేను, నారాయణగారు, సు ్బరావుగారూ కూడా ఆ నవ్వులో పాలు పంచుకొన్నాము.

-కానీ ఎన్నాళ్ళనుంచో నాలో ఉన్న ప్రశ్నలన్నీ ఆవేళ బయటకు వచ్చాయి.

"వాళ్ళ మాటలకేం గురుమూర్తిగారూ, మీ మొదటి కథకు యిలా భంగం కలగటం నేను సహించను. మీరు కానీండి !"

గురుమూర్తిగారు ఆ కథ సిన కాగితాలను నావైపు విసరబోతూ అన్నారు-"ఇవి తీసుకోండి, మీరు చదువుకొందురుగాని !''

"అహ, అలా కుదరదు. మీ ు కానీండి. రసజ్ఞులైన పాఠకులు దొరకటంకన్నా రచయితకు లభించే అదృష్టం ఏముంది? మీ కథను ఇంత శ్రద్ధగా వినే శ్రోత ఉండగా ఇంకేం, కానీం ి!" అన్నారు నారాయణగారు.

గురుమూర్తి నవ్వి నెమ్మదిగ అన్నారు: "యికాంఎందుకండీ, తర్వాత కథ మీకంతా తెలిసిపోయిందికదా ! నేను ఊరికే ఫుట్‌లైన్స్ చెప్పేస్తాను!" అంటూనే కాగితాలను మడిచి లాల్చీ జేబులోకి తోసేసుకున్నారు మళ్ళీ.

"సరే, సత్యం, చెప్పేది వినూ! ఆ రోజు సూర్యం పెన్సిలిన్ సీసాలో చూసింది-పాదరసం!

కాలేజీ లేబరేటరీలో ఏవో ప్రయోగాల కోసం ఉంచిన మెర్క్యూరీ అది. రోజూ... రోజూ కాకపోతే కెమిస్ట్రీ ప్రాక్టికల్స్ ఉన్నపుడల్లా సూర్యం పెన్సిలిన్ సీసానిండా బయటకు తెచ్చేవాడు. అది తెచ్చి వెంకటరావుకు ఇస్తే సీసాకు అయిదు రూపాయలు ఇచ్చేవాడు.

-ఇది కాలేజీ ఆఖరివరకూ సాగేదే కానీ దురదృష్టం-ఓరోజు పెన్సిలిన్ సీసా, డిసెక్షన్ బాక్స్‌లోంచి జారి కింద పడింది.

లేబరేటరీ అంతా తళతళ మెరిసే ముత్యాలు!

మెర్క్యూరీ కిందపడి తునా తునకలయింది. ఆ చప్పుడు యాదగిరి విన్నాడు కానీ నరసింహమూర్తి వినలేదు. అతను ఏ లీలారాధనలోనో, ప్రమీల ప్రేమాయణంనో ఉండిఉంటాడు. కానీ ఏంచేయాలి? కిందపడింది ఎత్తలేంకదా! ఎంత ప్రయత్నించినా పాదరసం మరింత చిందర వందర అవుతుందేకానీ దగ్గరకు చేరదుకదా !-ఆఖరికి దొరికిపోయాడు సూర్యం.

వారంరోజుల సస్పెన్షన్‌తో సూర్యం ఆ అవమానం నుంచి బయట పడ్డాడు.

"ఇది అతని జీవితంలో మొదటి అధ్యాయం !" అంటూ అగాడు గురుమూర్తి.

—"ఆ తర్వాతే మీరు ఈ ఫ్యాక్టరీలో చేరారన్న మాట!" అన్నారు నారాయణ గారు.

నాకు జ్ఞానోదయం అయింది – ప్రతి వాడు ఏకంగా గొప్పవాడు అయిపోడు. వాడి గొప్పతనం వెనుక ఎప్పటిదో చిన్నతనం ఉండే ఉంటుంది. ఆ చిన్నతనం గురించి గురుమూర్తి చెప్పనే చెప్పాడు. ఎటొచ్చీ ఆయన కథలో సూర్యం అనే పేరు తనకు పెట్టుకున్నారు. అంతే తేడా !!

—తర్వాతది అంతా ఇటీవలి చరిత్ర.

తెలిసిన వాళ్ళను కదిపితే కథలు కథలుగా చెప్తారు.

కానీ ఎవర్నో అడగటం దేనికి ? ఎదురుగా ఆయనే ఉండగా....!

ఏ జరిగిందో ఆ తర్వాత...."

"ఏం జరుగుతుంది - అక్కడ తిన్న తన్నులు అక్కడే మర్చిపోయాం! ఇక్కడ చేరాను. కెమిస్ట్రీ లేబరేటరీలో ఉండే పదార్థాల విలువ ఏమిటో తెలిసిన వాడిని! ఇక్కడ నన్ను ఏకంగా ఆ సెక్షన్‌కే వేశారు, రోజూ మాకు మెర్క్యూరీతోనే పని !!

దొంగకే ఇచ్చారు తాళాలు అనుకొన్నాను

దొంగ అనుకోవడం తప్పే కాని నిజానికి ఎవరు కాదు దొంగ అనుకొన్నాను, నన్ను నేను సమర్థించుకొంటూ.

దోపిడి అనేది ఎప్పుడూ ఖచ్చితంగా దోపిడి లాగానే ఉండనక్కర్లేదు. నీకు చెందనది దోచుకోవటం ఎంత తప్పో నీకు చెందబోయేది దోచుకొన్నా అంతే తప్పు.

ఇక్కడ ఈ ఫ్యాక్టరీలో తల తిప్పి ఎంత ప్రయత్నించి వెతికినా, నా ఊరికి, నా జిల్లాకు, నా రాష్ట్రానికి సంబంధించిన వాడెవడూ కనపడడు. అయినా ఈ ఫ్యాక్టరీ నా రాష్ట్రంలో ఉంది. ఎవడికి లాభం?- పక్కన ఉండే రాష్ట్రాల వారికి ! నాకు ఒళ్ళు మండేది. వాళ్ళు చేసేది ఓ రక దోపిడీ. మన యువకుల ఉద్యోగాలు వాళ్ళు దోచుకొనే వారు. మరి నేను ఈ ఫ్యాక్టరీని దోచుకొంటేనేం ? అనే తెలివి తక్కువ కక్ష అధికమయేది నాలో.

ఆ పనే చేయనారంభించా.

—రోజూ... కాలేజీలో చిన్నతనం, అనుభవం లేమివల్ల చేసిన తప్పుల్ని చేయక.... ఇప్పుడు జాగ్రత్త పడ్డాను.

రోజూ నా జేబులో ఓ చవుకపాటి ఫౌంటెన్ పెన్ తీసుకెళ్ళేవాడిని. వెళ్ళేటప్పుడు ఖాళీగా ఉండే ఆ పెన్, తిరిగి వచ్చాక నాకు ధనలక్ష్మి ప్రసాదం చేసేది.

అంత పెద్ద ఫ్యాక్టరీ - కొన్ని బిందువుల మెర్క్యూరీ పోతేనేం, ఎవడికి తెలుస్తుంది?? అనుకొనేవాడిని.

అప్పట్లోనే వెంకటరావు - అదే నాకు కాలేజీలో హితబోధ చేసిన వాడు-వాడూ చేరాడు యిదే ఫాక్టరీలో. యిపుడు తోడు దొంగలం! ఒకే కన్నం. ఒకే యింటికి !!—

కానీ...ఓ రోజు ఫ్యాక్టరీ గేటు ముందు సెక్యూరిటీ చెక్ జరుగుతూ ఉండగా జేబులోంచి ఆ ఫౌంటెన్ పెన్ కిందపడింది. పెన్ను నా దురదృష్టం కొద్దీ ఆ గార్డు కాలి కింద పడింది అంతే! అందులోని మెర్క్యూరి నేలంతా చెదిరి, నా అపరాధాన్ని వేయి నోళ్ళ చెప్పింది. అందరూ నోళ్ళు తెరిచి విన్నారు. పాదరసం చూపిస్తున్న సాక్ష్యాన్ని చూశారు.

అందరూ యిలా నా నేరాన్ని చూస్తోంటే - వెంకటరావు — నాకన్నా సెక్యూరిటీ గేట్ వద్ద వెనక ఉన్నవాడు - జాగ్రత్త పడ్డాడు. వెనక్కి వెళ్లి ఫ్యాక్టరీలో తను తెస్తున్న పాదరసాన్ని వదిలి వచ్చేశాడు. అప్పుడికి నా మీద నేరారోపణ జరిగింది. సస్పెండ్ చేశారు.!" అని ఆగారు గురుమూర్తిగారు!

అందరం విన్నదీ అదే!

కథ అదే. కథనం మాత్ర కొంత తేడాలో ఉండేది. ఎవరివీలును బట్టి వాళ్ళు, ఎవరి స్తోమతను బట్టి వాళ్ళ కల్పనలు జోడించి కథను మరింత రసవత్తరం చేసేవారు.

నేనే అడిగాను తేరుకొంగా "బాగుందండీ మరి వెంకటరావు కథ ఏమయినట్లు?"

గురుమూర్తి నవ్వారు! "మవుతుంది. తెలివైనవాడు కాబట్టి, నానేరం ఋజువైన తర్వాత వెంకటరావు ఫ్యాక్టరీకి రాజీనమా చేశాడు. కాబట్టి, వెంకటరావుకు ఫ్యాక్టరీ వాళ్లు గౌరవ మర్యాదలతో వీడ్కోలు చెప్పారు. దురదృష్టవంతుడిని కాబట్టి, తీసారు నన్ను! వెంకటరావు ఈ రోజున ఫ్యాక్టరీ పెట్టుకొంటున్నాడు స్వంతంగా!" గురుమూర్తి క్షణం ఆగి మళ్లీ చెప్పటం ప్రారంభించారు. "ఇద్దరం చేసిందీ ఒకే నేరం! కానీ నేను దొరికాను - దొంగను! అతను దొరకలేదు - దొర అయ్యాడు. వెంకటరావు ఈ నేరం చేశాడని నేను చెప్తే ఇనీ ఎవరికి తెలీని రోజు యిది!"

ఆయన ఆగారు.

రాజుగారు నెమ్మదిగా అన్నారు. "సారీ గురుమూర్తి గారు— మీ గురించి తెలుసుకానీ...యింత వివరంగా తెలీదు"!

"అందుకే చెప్పానండి— నిజానికి నేనూ సంపాదించాను బాగానే.

కానీ అదంతా ఖర్చు పెట్టకోవటానికే సరిపోయేది నాకు ! అందుకే ఈ రోజు మళ్ళీ ఉద్యోగం కోసం వెంకటరావు దగ్గరకే వెళ్ళి నిలబడుతున్నాను."

నేను ఉలిక్కిపడ్డాను. "ఆయన ఇస్తారా?"

గురుమూర్తి నవ్వారు — "నిజమే, ఇవ్వకపోవచ్చు. కారణం మేమిద్దరమూ రసజ్ఞులమే ! ఇంకో విధంగా ఇవ్వొచ్చు — కారణం, నేనే వాడిని పరోక్షంగానైనా రక్షించగలిగాను!"

గురుమూర్తి అనేది నిజం ! కానీ వెంకట రావు తెలివైన వాడైతే, గురుమూర్తికి ఉద్యోగం ఇవ్వడు. ఎవ్వడూ కోరి కోరి తన రహస్యాలు తెలిసిన వాడిని పక్కన ఉంచుకోడు. తప్పనిసరి అయితే తప్ప!! వెంకటరావుకు గురుమూర్తి తప్పనిసరి కాడు!!

—కథ విషాదాంతం అవుతుందని అందరికీ తెలుసు. కథకులమయిన మేం పసిగట్టగలిగాం

రెండు నిముషాల నిశ్శబ్ద తర్వాత, నారాయణ గారు టీ కోసం మళ్ళీ ఆర్డర్ జారీ చేశారు.
*








Dattaram RD 5